Print Email Clip Article Image View
Rate This Article




# వైభవంగా ప్రారంభమైన పాతపంటల జాతర

## నెల రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు



**జహీరాబాద్:** మెదక్‌జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో పాత పంటల జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం న్యాల్‌కల్ మండలం హుశాసెల్లి గ్రామంలో ప్రారంభమైన ఈ జాతర ఫిబ్రవరి 13న ఝరాసంగం మండలం మాచునూర్‌లో నిర్వహించే కార్యక్రమంతో ముగుస్తుంది. డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) ఆధ్వర్యంలో 45 గ్రామాల్లో నిర్వహించే జాతరలో ప్రధానంగా చిరుధాన్యాల ప్రాధాన్యతను చాటి చెబుతారు. వీటిని సాగు చేయడం, ఆహారంగా తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తారు. ఈ సందర్భంగా ఎడ్ల బండ్లలో చిరుధాన్యాలను ప్రదర్శిస్తారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యతనివ్వాలని కూడా జాతర ఉత్సవాల్లో సూచనలిస్తారు. ప్రారంభ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ డైరెక్టర్ ఎస్.గాలెబ్, సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయోలజీ సీనియర్ శాస్త్రవేత్త జి.ఉమాపతి, విదేశీ ప్రతినిధులు ఆంద్రియాస్ రికెబెర్గ్, భానుమతి నటరాజన్, క్రిష్టియాన్ గ్రెస్ టెటర్, డీడీఎస్ డైరెక్టర్లు పి.వి.సతీష్, రుక్మిణీరావు, న్యాల్‌కల్ తహశీల్దార్ దశరథ్‌సింగ్, హుశాసెల్లి సర్పంచ్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




